


APTEL/2015/65279

V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com

e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21

సంపుటి : 6 సంచిక : 302 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 09-05-2020 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-

# ఏపీలో 1887కు చేరిన కోవిడ్ కేసులు

**(విన్యూస్, అమరావతి) :** ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి విజృంభణ కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 7,320 శాంపిల్స్ పరీక్షించగా... 54 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. దీంతో ఇప్పటి వరకు రాష్ట్రంలో నమోదైన కేసుల సంఖ్య 1887కు చేరింది. కరోనాతో ఇవాళ విశాఖలో ఒకరు, కర్నూలు జిల్లాలో ఇద్దరు మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 41కి చేరింది. ప్రస్తుతం వివిధ కొవిడ్ ఆసుపత్రుల్లో 1004 మంది చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు కోలుకుని 842 మంది డిశ్చార్జి అయ్యారు.

# విశాఖ ఘటనపై కమిటీ నియామకం

**(విన్యూస్, హైదరాబాద్) :** విశాఖ గ్యాస్ లీకేజీ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధ్యక్షతన నియమించిన ఈ కమిటీలో పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల్ వలెవన్, విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, నగర పోలీసు కమిషనర్ ఆర్‌కే మీనా, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి వివేక్ యాదవ్ సభ్యులుగా ఉంటారని హైపవర్ కమిటీ పేర్కొంది. స్టైరీన్ గ్యాస్ లీకేజీ ప్రమాదంతోపాటు భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర అంశాలపై ప్రామాణిక విధానాన్ని రూపొందించాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నెల రోజుల్లోగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ఎల్‌జీ పాలిమర్ సంస్థ యూనిట్‌లో జరిగిన ప్రమాదానికి సంబంధించిన ఘటనను లోతుగా విచారణ చేయడంతోపాటు సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించిందా? అన్న అంశంపై కూడా అధ్యయనం చేయాలని సూచించింది.

# మచిలీపట్నంలో పొంచి ఉన్న ప్రమాదం

**-జనావాసాల మధ్యలో గ్యాస్ గోడౌన్లు**

**-సేఫ్టీ గాలిలో...అధికారుల చర్యలు నిల్?**

**-విశాఖ ప్రమాదంతో హడలిపోతున్న సమీప ప్రజలు**

**-తొలగించాలంటున్న బిసి సంఘ నాయకులు**

**(విన్యూస్, మచిలీపట్నం) :** విశాఖలో గ్యాస్ లీకేజ్‌తో 12 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో మచిలీపట్నంలో ఇళ్లమధ్య జనావాసాల మధ్య ఉన్న గ్యాస్ గోడౌన్లతో ప్రజలు హడలిపోతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత లక్షలు, కోట్లు నష్టపరిహారం కింద చెల్లించే కన్నా ముందుగా జనావాసాల మధ్య ఉన్న గ్యాస్ గోడౌన్లను తరలించాలనే డిమాండ్ ఊపందుకుంటోంది. ఒక ఇంటిలో గ్యాస్ బండ పేలితేనే ఆ ఇంటిలో ఉండే వారి మరణంతో పాటు ఆ ఇల్లు కూడా ధ్వంసం అయిన ఘటనలు తెలుసు., అటువంటిది గ్యాస్ గోడౌన్లో వేలాది బండలు ఉంటాయి దాంట్లో ప్రమాదం జరిగితే ఎన్ని వందల మంది ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందో ఆలోచించాలంటేనే గుండె హడలిపోయే పరిస్థితి. ఈ స్థితిలో వెంటనే ఇళ్ల మధ్య ఉన్న గ్యాస్ గోడౌన్లను



తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

**మచిలీపట్నంలో ఇళ్ల మధ్య మూడు గోడౌన్లు!**

మచిలీపట్నంలో గొడుగుపేట, రాజాగారి సెంటరు, సుకర్ లాబాద్ లలో మూడు గ్యాస్ గోడౌన్లు ఉన్నాయి. కొన్నేళ్లుగా అవి ఉంటున్నా ప్రమాదం జరగలేదు కాని జరిగితే నష్టం బీభత్సంగా ఉంటుందనే వాదనలు ఉన్నాయి. ఇళ్ల మధ్యలో ..గ్యాస్ గోడౌన్స్ ఉండటంతో భయంతో చుట్టుపక్కల వారు జీవనం సాగిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టినా ఫలితం లేదు. అధికారులు ఆమ్యామ్యాలు తీసుకుని



మిన్నకుండిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రమాదం ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కనీస ప్రమాదనివారణ చర్యలు నిల్!**

ఇళ్లమధ్యనే గ్యాస్ గోడౌన్లు ఉన్నా ఆ గోడౌన్ల దగ్గర కనీస సేఫ్టీ చర్యలు తీసుకున్న ఆనవాలు కనిపించడం లేదు. కనీసం ప్రమాదం జరిగితే మంటలు ఆర్పేందుకు చుక్క నీరు కనిపించదు. నిబంధనల ప్రకారం ప్రతి గోడౌన్‌దగ్గర 5వేల నీటి సంపు ఏర్పాటు చేయాల్సి ఉంది. సంపు సంగతి దేవుడెరుగు కనీసం చెంబు నీరు కూడా




కనిపించట్లేదు. ఈ తరుణంలో గోడౌన్ల దగ్గర ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలు, ఆస్తులకు దిక్కు ఎవరు అనే ప్రశ్న ఉదయిస్తోంది.

**వెంటనే తరలించాలి:బిసి సంఘ నేతలు**

జనావాసాల్లో ఉన్న గ్యాస్‌గోడౌన్లను వెంటనే తరలించాలని బిసి సంక్షేమ సంఘ పట్టణ అధ్యక్షుడు శేకుబోయిన సుబ్రహ్మణ్యం, నాయకులు రేణు తదతరులు డిమాండ్ చేశారు. శుక్రవారం గ్యాస్ గోడౌన్ల దగ్గర బిసి సంక్షేమ సంఘ నాయకులు ధర్నా చేశారు. వెంటనే గోడౌన్లను జనావాసాల నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయా గోడౌన్లలో గోడౌన్స్ పరిమితికి మించిన గ్యాస్ బండలు ఉన్నాయిని వారు ఆరోపించారు. ఏగోడోన్లోనూ ఎటువంటి ఫైర్ సంబంధించిన ప్రికాషన్స్ లేవు అని ఆరోపించారు. జనావాసాల మధ్య గ్యాస్ గోడౌన్ ను తీసివేసి ఊరు చివరకు తరలించాలని స్థానికులు, బిసి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు.

# గ్యాస్‌లీకేజీ దుర్ఘటనపై పూర్తి దర్యాప్తు చేయాలి: సీఎం జగన్

**(విన్యూస్, అమరావతి) :** గ్యాస్ లీక్ దుర్ఘటన, అనంతరం తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ నీలం సాహ్ని, కలెక్టర్ వినయ్‌చంద్, పోలీస్ కమిషనర్ ఆర్ కే మీనా పాల్గొన్నారు. ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్ నివారణకు చేపట్టిన చర్యలను సీఎంకు కలెక్టర్ వినయ్‌చంద్ వివరించారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని సీఎస్ నీలం సాహ్ని తెలిపారు. ట్యాంకర్‌లోని రసాయనంలో 60శాతం పాలిమరైజ్ అయ్యిందని, మిగిలిన 40శాతం కూడా పాలిమరైజ్ అవుతుందన్నారు. దీనికి 18 నుంచి 24 గంటల సమయం పడుతుందని నిపుణులు చెప్తున్నారని నీలం సాహ్ని తెలిపారు. ఫ్యాక్టరీలోని అన్ని ట్యాంకులు కూడా భద్రంగా ఉన్నాయన్న సీఎస్.. విశాఖకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైపవర్ కమిటీ వస్తోందన్నారు.

కాగా, ఈ ఘటనపై దర్యాప్తు చేసి తగిన కార్యాచరణ, ప్రణాళికతో రావాలని సీఎం సూచించారు. కాలుష్య నివారణా మండలి క్రియాశీలకంగా ఉండాలని తెలిపారు. కాలుష్యకారక అంశాలపై ఫిర్యాదులు, వాటి నివారణకు, పాటించాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను సిద్ధంచేయాలని సీఎం ఆదేశించారు. విశాఖపట్నంలో ఇలాంటి విషవాయువులు ఉన్న పరిశ్రమలు ఎన్ని ఉన్నాయో తెలుసుకుని, అందులో జనావాసాల మధ్య ఉన్న పరిశ్రమలను గుర్తించాలన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు



జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై దృష్టిపెట్టాలన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వాటి తరలింపుపై కూడా విధానపరమైన ఆలోచనలు చేయాలని సూచించారు. జరిగిన ఘటనను దృష్టిలోకి తీసుకుని భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బంది రాకుండా జనావాసాలకు దూరంగా తరలింపుపై తగిన ఆలోచనలు చేయాలన్నారు. అలాగే ఫ్యాక్టరీలో ప్రస్తుతం ఉన్న రసాయనాలను తరలించే అవకాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేదా ఉన్న ముడిపదార్థాలను పూర్తిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాల్సిన మార్గాలపైకూడా ఇంజినీర్లతో మాట్లాడాలన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రకటించిన కోటి రూపాయల పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు..

# ఏపీలో కేంద్ర బృందం పర్యటన

**(విన్యూస్, అమరావతి) :** కరోనా వైరస్ ఉద్ధృతి దృష్ట్యా రాష్ట్రంలోని తాజా పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర ప్రత్యేక బృందం రాష్ట్రానికి వచ్చింది. ఇందులో భాగంగా కొవిడ్ కంట్రోల్ రూమ్‌లో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డితో భేటీ అయ్యారు. వైరస్ వ్యాప్తి, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైరస్ ఉద్ధృతి ఎక్కువగా ఉన్న గుంటూరు, కర్నూలు జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటించనుంది. రాష్ట్రంలో పరిస్థితిని కేంద్ర బృందాలకు వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



ఏపీలో పర్యటిస్తున్న కేంద్ర కరోనా బృందంలో... కృష్ణా జిల్లాలో డాక్టర్ వివేక్ అధిష్, డాక్టర్ రుశి గైలాంగ్ పర్యటించనున్నారు. కర్నూలు జిల్లాకు డాక్టర్ సంజయ్ సాధు, డాక్టర్ ఎం.దోబె వెళ్లనున్నారు. గుంటూరు జిల్లాకు డాక్టర్ బాబీ పాల్, డాక్టర్ నందిని భట్టాచార్య వెళ్లనున్నారు.

# భారత్‌లో 24గంటల్లో 103మరణాలు

**(దిల్లీ) :** భారత్‌లో కరోనా మహమ్మారి రోజురోజుకు ఉగ్రరూపం దాలుస్తోంది. గత కొన్నిరోజులుగా దేశంలో సరాసరి రోజుకు మూడువేల కేసులు నమోదవుతున్నాయి. గడచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా కొత్తగా 3390 పాజిటివ్ కేసులు నిర్ధారణ కాగా 103 మంది మరణించారు. దీంతో దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య శుక్రవారం నాటికి 56,342కు చేరగా 1,886 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. మొత్తం



బాధితుల్లో ఇప్పటివరకు 16,540మంది కోలుకుని డిశ్చార్జి కాగా మరో 37,916 మంది చికిత్స పొందుతున్నారు. అయితే మహారాష్ట్ర, గుజరాత్‌లలో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. ఈ రెండు రాష్ట్రాల్లో కరోనా కట్టడికి మరిన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. అంతేకాకుండా విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా స్వదేశాలకు రప్పించే కార్యక్రమం గురువారమే మొదలైంది. ఈ సందర్భంలో అన్ని రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది.

**మహారాష్ట్రలో 694, గుజరాత్‌లో 425 మరణాలు..**

మహారాష్ట్రలో కొవిడ్-19 విజృంభణ కొనసాగుతూనే ఉంది. నిన్న ఒక్కరోజే రాష్ట్రంలో 1216కొత్త కేసులు, 43మరణాలు సంభవించాయి. దీంతో ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 17,974కి చేరగా 694మంది మృత్యువాతపడ్డారు. ముంబయి మహానగరంలో కరోనా తీవ్రత రోజురోజుకు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఒక్క ముంబయి నగరంలోనే కరోనా బాధితుల సంఖ్య 11వేలు దాటింది. గుజరాత్‌లో నిన్న కొత్తగా 387కేసులు నిర్ధారణ కావడంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 7012కి చేరింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 425మంది మృత్యువాతపడ్డారు. తమిళనాడులో వైరస్ తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. కేవలం నిన్న ఒక్కరోజే రాష్ట్రంలో 580కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 5409కి చేరగా 37మంది ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజధాని దిల్లోలోనూ బుధవారం ఒక్కరోజే 448 కొత్త కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో దీల్లీలో ఈ వైరస్ బారినపడినవారి సంఖ్య 5980కి చేరగా 66మంది మరణించారు. మధ్యప్రదేశ్‌లోనూ కొవిడ్ ఉద్ధృతి కొనసాగుతోంది. రాష్ట్రంలో మొత్తం 3252 పాజిటివ్ కేసులు నిర్ధారణ కాగా ఇప్పటివరకు 193మంది మరణించారు. పశ్చిమ బెంగాల్‌లోనూ కరోనా మరణాల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇప్పటివరకు రాష్ట్రంలో 151మంది మృత్యువాతపడగా మొత్తం 1548 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రాజస్థాన్‌లో ఇప్పటివరకు కరోనా సోకిన 97మంది ప్రాణాలు కోల్పోయారు.

**ఆంధ్రప్రదేశ్‌లో 1833, తెలంగాణలో 1122 కేసులు..**

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ తీవ్రత కొనసాగుతూనే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న ఒక్కరోజే 56పాజిటివ్ కేసులు నిర్ధారణ కావడంతో మొత్తం బాధితుల సంఖ్య 1833కి చేరింది. వీరిలో ఇప్పటివరకు 38మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక తెలంగాణలో నిన్న కొత్తగా 15 కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1122కి చేరగా 29మంది చనిపోయారు.

# 50 కోట్లు కట్టండి..ఎల్‌జీ పాలిమర్స్‌కు ఆదేశం

**ఐదుగురు సభ్యులతో కమిటీ నియమించిన ఎన్జీటీ**

**(దిల్లీ):** విశాఖపట్నం గ్యాస్ లీకేజీ ఘటనపై జాతీయ హరిత ట్రైబ్యునల్? (ఎన్జీటీ) కేంద్ర ప్రభుత్వం, ఎల్‌జీ పాలిమర్స్ ఇండియా, జాతీయ కాలుష్య నియంత్రణ బోర్డుకు (సీపీసీబీ) నోటీసులు జారీ చేసింది. ప్రాణ నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనా ఆధారంగా రూ.50 కోట్లు మధ్యంతర మొత్తాన్ని జమ చేయాలని ఎల్‌జీ పాలిమర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను ఆదేశించింది. జస్టిస్ బి.శేషశయనా రెడ్డి నేతృత్వంలో ఐదుగురు సభ్యుల కమిటీని నియమించింది. ఈ సంఘటనపై దర్యాప్తు జరిపి మే 18 లోపు నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. ఈ మేరకు ఎన్జీటీ ఛైర్‌పర్సన్ జస్టిస్ ఆదర్శ్ కుమార్ గోయెల్ నేతృత్వంలోని ధర్మాసనం ఉత్తర్వులు వెలువరించింది.

కమిటీ సభ్యులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ వీసీ వి.రామ చంద్రమూర్తి, ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ పులిపాటి కింగ్‌తో పాటు సీపీసీబీ సభ్య కార్యదర్శి, సీఎస్ఐఆర్ డైరెక్టర్, వైజాగ్‌లోని నీరి హెడ్‌లను నియమించింది. ఈ కమిటీ వీలైనంత త్వరగా ఘటన జరిగిన ప్రదేశాన్ని, కంపెనీని సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని, ఈ-మెయిల్ ద్వారా నివేదిక పంపాలని ఆదేశించింది.

నిజనిర్ధారణ బృందానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను విశాఖపట్నం కలెక్టర్ అందించాలని కూడా ఎన్జీటీ ఆదేశించింది. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సీపీసీబీ ఛైర్మన్‌కు సూచించింది. ఘటనకు కారణాలు ఏమిటి? ఎంత మంది మరణించారు?ఎంతమందిపై దీని ప్రభావం ఉంది? పర్యావరణానికి ఎంతమేరకు ముప్పు వాటిల్లింది? జీవరాశులకు జరిగిన నష్టం ఏమిటి? అధికారుల పాత్ర ఎంత? అనే అంశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎన్జీటీ.. కమిటీని కోరింది. స్టైరిన్ వాయువు ప్రమాదకర రసాయనమని అభిప్రాయపడిన ఎన్జీటీ.. ఆన్-సైట్, ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ అవసరమని, నష్టం నివారణకు ప్రణాళికలపై కూడా నివేదిక ఇవ్వాలని సూచించింది.

# ఎల్జీ పాలిమర్స్‌ను మూసేయాలి: చంద్రబాబు

**(విన్యూస్, అమరావతి) :** ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమను వెంటనే మూసివేయాలని, అవసరమైతే అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించాలని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. విశాఖ ఘటనపై శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... గ్యాస్ లీక్ ప్రమాదంపై తూతూ మంత్రంగా దర్యాప్తు చేయడం సరికాదని, ఆయా రంగాల్లో నిపుణులు మాత్రమే విచారణ చేయాలన్నారు. కంపెనీపై సాధారణ కేసులు మాత్రమే పెట్టారని విమర్శించారు. బాధితులను ఆదుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



"గ్యాస్‌లీక్ ప్రమాదంపై ఇప్పటికే హైకోర్టు, ఎన్‌హెచ్‌ఆర్‌సీ, ఎన్‌జీటీ సుమోటోగా తీసుకున్నాయి. కేంద్రంతో మాట్లాడి ఇలాంటి పరిశ్రమల్లో మరిన్ని భద్రతా చర్యలు చేపట్టాలి. జనావాసాల మధ్య ఇలాంటి పరిశ్రమలు ఉండటం సరికాదు. పరిశ్రమలకు అనుమతి ఇచ్చేటప్పుడు నిబంధనలు పాటించాలి. ఇలాంటి ఘటనలను తేలిగ్గా తీసుకునేలా సీఎం ప్రకటన ఉంది. గ్యాస్ లీక్ ఘటనపై సమీక్ష చేయాలని కేంద్రాన్ని కోరుతున్నా. గాలి స్వచ్ఛతపై అధ్యయనం చేయాలి. కేంద్రం నుంచి అనుమతి వచ్చిన వెంటనే విశాఖ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. ధైర్యంగా ఉండాలని విశాఖ ప్రజలను కోరుతున్నా" అని చంద్రబాబు వివరించారు. గ్యాస్ లీక్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఇంటి వద్దకే మద్యం సరఫరా!

**రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలన్న సుప్రీం కోర్టు**

**(దిల్లీ):** ఇంటి వద్దకే మద్యం సరఫరా లేదా పరోక్ష అమ్మకాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు సూచించింది. మద్యం దుకాణాల వద్ద ప్రజలు గుమిగూడకుండా, భౌతిక దూరం ఆంక్షలు పటిష్ఠంగా అమలయ్యేందుకు తమ సలహాను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది.

కరోనా వైరస్ లాక్‌డౌన్‌లో మద్యం అమ్మకాలకు అనుమతినివ్వడం సాధారణ పౌరుడి జీవితంపై ప్రభావం చూపిస్తోందని దాఖలైన పిల్‌ను న్యాయమూర్తులు అశోక్ భూషణ్, సంజయ్ కిషన్‌కౌల్, బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించింది.

'మేం ఎలాంటి ఆదేశాలు జారీ చేయం. భౌతిక దూరం పాటించేందుకు ఇంటి వద్దకే మద్యం



సరఫరా లేదా పరోక్ష అమ్మకాలను రాష్ట్రాలు కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి' అని ధర్మాసనం తెలిపింది. 'ఇంటి వద్దకే మద్యం సరఫరాపై చర్చలు కొనసాగుతున్నాయి. మమ్మల్ని ఏం చేయమంటారు?' అని న్యాయమూర్తి ఎస్‌కే కౌల్ ప్రశ్నించారు.

పరిమిత సంఖ్యలోనే మద్యం దుకాణాలు తెరవడంతో భౌతిక దూరం అమలు కష్టమవుతోందని పిటిషనర్ తరఫు న్యాయవాది దీపక్ సాయి అన్నారు. 'మద్యం అమ్మకాల వల్ల సామాన్యుడి జీవితంపై ప్రభావం పడొద్దు. విక్రయాలపై కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు స్పష్టతనివ్వాలి' అని కోరారు.

మద్యాన్ని ఇంటికి వద్దకే సరఫరా చేసే అంశాన్ని జొమాటో పరిశీలిస్తోందని ఇంతకుముందే కొన్ని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాగా అందుకు సంబంధించిన చట్టపరమైన నిబంధన భారత్‌లో లేదని తెలిసింది. నిబంధనల మార్పు కోసం కొందరు లాబీయింగ్ చేస్తున్నారని సమాచారం.

V న్యూస్

# సమగ్ర వ్యూహంతో సమరభేరి

భారతదేశంలో ఒక్క కరోనా పాజిటివ్ కేసు కూడా నమోదు కాని రోజుల్లోనే ఆ మహమ్మారి వలల ముప్పును ముందే పసిగట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుంది. డిసెంబరులో చైనాలో కరోనా కలవరం మొదలైనప్పుడే అది మన గడప కూడా దాటనుందని ఆయన గుర్తించారు. మన దేశంలో మొట్టమొదటి కేసు జనవరి 30న నమోదైంది. అంతకుముందు నుంచే ఆయన ప్రతీ మంత్రివర్గ సమావేశంలో కరోనా వైరస్ కేవలం చైనాకు పరిమితం కాబోదని, దాన్ని ఎదుర్కోవడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని మమ్మల్ని హెచ్చరిస్తూ వచ్చారు. తదనుగుణంగా మొదట విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు కరోనా పరీక్షలు చేయడం మొదలుపెట్టి, తరవాత క్రమంగా పరీక్షలను విస్తృతం చేయనారంభించాం. రైలు, విమాన ప్రయాణాలను రద్దు చేశాం. కరోనా అనుమానితులను మనేసర్‌లో విదేశాంగశాఖ ఏర్పాటుచేసిన శిబిరంలో క్వారంటైన్ చేశాం.

భారత ప్రభుత్వం కరోనా తీవ్రతను గ్రహించి దాన్ని ఎదుర్కోవడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోసాగింది. మొదట్లో మన దేశంలో కొవిడ్ 19 చికిత్సకు ప్రత్యేకించిన ఆస్పత్రులుటూ ఏవీ ఉండేవి కావు. కానీ, ఇప్పుడు దేశమంతటా 700 ప్రత్యేక కొవిడ్ ఆస్పత్రులు, రెండు లక్షల పైచిలుకు ఐసొలేషన్ పడకలు, 15 వేల ఐసీయూ పడకలను సిద్ధం చేసుకున్నాం. కరోనా రోగులకు చికిత్స చేసే వైద్యులు, వైద్య సిబ్బందికి వైరస్ సోకకుండా అడ్డుకునే వ్యక్తిగత రక్షణ దుస్తులు (పీపీఈ) ఉత్పత్తిచేసే కర్మాగారాలేవీ లేకపోవడంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వచ్చేది. కానీ, ఇప్పుడు పీపీఈల తయారీలో 39 కర్మాగారాలు తలమునకలుగా ఉన్నాయి. ఇప్పటికే 22 లక్షల పీపీఈ కిట్ల పంపిణీ కూడా జరిగిపోయింది. కొవిడ్‌కు ముందు ఎన్95తో సహా ఎటువంటి మాస్కులూ భారత్‌లో తయారయ్యేవి కావు. ఇప్పుడు 60 లక్ష మాస్కుల తయారీ, పంపిణీ జరిగిపోయాయి. నేడు ఎన్95తో సహా పలు రకాల మాస్కుల తయారీకి కొత్త ఫ్యాక్టరీలు వెలిశాయి. అనేక చిన్న యూనిట్లతోపాటు కుటుంబాలూ మాస్కులు తయారుచేస్తున్నాయి. గతంలో దేశమంతటికీ పుణెలో ఒకే ఒక్క వైరాలజీ టెస్టింగ్ ల్యాబ్ ఉండేది. అక్కడ రోజుకు 4,000 కరోనా పరీక్షలు మాత్రమే చేయగలిగేవాళ్లం. ఇప్పుడు ఏకంగా 300 ల్యాబ్‌లు ఏర్పడి రోజుకు 80 వేల పరీక్షలు చేసే స్థాయిని అందుకున్నాం. కొవిడ్ వ్యాప్తికి ముందు దేశంలో ఉన్న వెంటిలేటర్లు కేవలం 8,400. ఇప్పుడవి 30 వేలకు మించిపోయాయి. మన కర్మాగారాలు మరో 30 వేల వెంటిలేటర్లను తయారుచేసే స్థితికి చేరాయి. ఇదంతా ప్రధాని మోదీ తీసుకున్న చొరవతోనే సాధ్యమైంది. ఒకవైపు దేశాన్ని సమర సన్నద్ధం చేస్తూనే, రెండోవైపు ఇతర దేశాల అధినేతలతో మాట్లాడుతూ పరస్పరం అనుభవాలను పంచుకున్నారు. ఇతరుల కార్యాచరణలో భారత్‌కు పనికొచ్చే అంశాలను అందిపుచ్చుకొని ఇక్కడ అమలు చేశారు.

కొవిడ్‌పై పోరుకు ఉద్యోగులను ఆర్థికంగా సన్నద్ధులను చేయడానికి భవిష్య నిధి ఖాతాల నుంచి కొంత నగదు ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇచ్చారు. ఫలితంగా తొమ్మిది లక్షల మంది ఉద్యోగులు, కార్మికులు రూ.36 కోట్లు ఉపసంహరించుకోవడం వీలైంది. చిన్న వ్యాపార సంస్థల యాజమాన్యాలు, కార్మికుల తరఫున మూడు నెలలపాటు భవిష్య నిధి మొత్తాలను ప్రభుత్వమే జమ చేస్తుందని మోదీజీ వాగ్దానం చేశారు. రిజర్వు బ్యాంకు రెపో రేట్లు తగ్గించి ఆర్థిక వ్యవస్థలోకి అదనంగా నాలుగు లక్షల కోట్ల రూపాయలు విడుదలయ్యేలా చూసింది. మధ్యతరగతివారి రుణ కిస్తీల చెల్లింపును మూడు నెలలపాటు వాయిదా వేసే సౌలభ్యం కల్పించింది.

కేంద్ర ప్రభుత్వం కేవలం కొవిడ్ చికిత్స కోసం రూ.15 వేలకోట్లు విడుదల చేసింది. రాష్ట్రాల ఉపద్రవ నియంత్రణ నిధికి రూ. 11 వేల కోట్లు విడుదల చేసింది. కేంద్రం భవన నిర్మాణ కూలీల కోసం రూ.31 వేలకోట్లు విడుదల చేసి, ఆ సొమ్మును వేగంగా పంపిణీ చేయాల్సిందిగా రాష్ట్రాలను కోరింది. పొలం నుంచి మార్కెట్‌కు వ్యవసాయోత్పత్తులు సులువుగా చేరేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు నిధులు వేగంగా అందించి, పంటలు విరగపండటానికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సాయపడుతున్నారు. కరోనా వల్ల వ్యవసాయం దెబ్బతినకుండా మోదీజీ అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారు. ప్రజల మనఃపూర్వక మద్దతు లేనిదే లాక్ డౌన్ విజయవంతం కావడం కష్టం. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ప్రజలతో మనసువిప్పి మాట్లాడుతూ వారి స్వచ్ఛంద సహకారం కోరుతున్నారు. నిరుపేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానని భరోసా ఇస్తున్నారు. సుదీర్ఘ లాక్ డౌన్ వల్ల వచ్చిపడే కష్టనష్టాలకు వారిని మానసికంగా సన్నద్ధుల్ని చేయడం వల్ల మార్చి 22న జనతా కర్ఫ్యూను 99 శాతం ప్రజలు స్వచ్ఛందంగా పాటించారు. మోదీజీ పిలుపు మేరకు ప్రజలు ఆ రోజు సాయంత్రం చప్పట్లు తాళాలు కొట్టి శంఖారావాలు చేసి కొవిడ్‌పై పోరాడే వైద్య సిబ్బందిని ఉత్సాహపరచారు. దీంతో ప్రజలు కొవిడ్‌పై సమైక్యంగా క్రమశిక్షణాయుతంగా పోరాడటానికి రంగం సిద్ధమైంది.

ప్రజలు ఈ పోరాటంలో అనుసరించాల్సిన నాలుగు అంచెల వ్యూహాన్ని మోదీజీ వారికి బోధించారు. అవి– ముఖానికి మాస్క్ ధరించడం, చేతులు తరచూ శుభ్రంగా కడుక్కోవడం, బయటికొస్తే భౌతిక దూరం పాటించడం, ఎంతో అవసరమైతే తప్ప ఇంటి గడప దాటకపోవడం. వీటిని పాటించడం ద్వారా ప్రజలు క్రమంగా కొవిడ్‌పై పోరుకు కావలసిన లక్షణాలను, అలవాట్లను అలవరచుకున్నారు. తమ ప్రవర్తనలో తగు మార్పులు చేసుకున్నారు. ఆపైన ప్రధాని మోదీ ఒక రాత్రి 9 గంటలకు 9 నిమిషాల సేపు దీపాలు వెలిగించాలని కోరిన మీదట దేశమంతా ఉత్సాహంగా ఆ పని చేసింది. ఇల్లూవాకిళ్లూ లేనివారు, మురికివాడ వాసులు కూడా దీపాలు వెలిగించడం కనిపించింది. మోదీజీ తమ భద్రత కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నారు కాబట్టి ఆయన పిలుపును ఈ విధంగా పాటిస్తున్నామని వారు చెప్పారు. మే మూడో తేదీన విమానాలు, నౌకల నుంచి వైద్యులపై పూలవర్షం కురిపించడం ద్వారా దేశమంతటినీ ఉత్తేజపరచారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటి నుంచీ కొవిడ్‌పై పోరుకు పటిష్ఠ వ్యూహం రూపొందించుకుని, దాన్ని అంచెలంచెలుగా అమలు చేస్తూ, అడుగడుగునా ప్రజలను కలుపుకొని ముందుకెళ్లారు. ప్రపంచంతో, ప్రజానీకంతో ఎప్పటికప్పుడు సంభాషిస్తూ కరోనా వైరస్‌ను అన్ని వైపుల నుంచి ముట్టడిస్తూ కొవిడ్ కట్టడికి సంపూర్ణ పోరాటం జరుపుతున్నారు.

కరోనా వ్యాప్తిని అరికట్టడానికి లాక్ డౌన్ విధించక తప్పదని గ్రహించిన మోదీజీ పేదల కోసం రూ.1.70 లక్షల కోట్ల సహాయక ప్యాకేజీ ప్రకటించారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**(విన్యూస్, మచిలీపట్నం) :** సబ్‌స్టేషన్‌ల నిర్వహణ కోసం శనివారం బందరు మండలంలో నుదయం 6.30 నుండి 11.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఇ శ్రీనివాస్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కోన, మంగినపూడి, జ్యూయలరీపార్క్‌లో సబ్‌స్టేషన్‌ల నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో మండల పరిధిలోని రుద్రవరం, గుండుపలెం, కోన, నెలితిప్ప, పల్లేతుమ్మలపలెం, పోలాట్టితిప్పా, పతేరు, మంగినపుడి, పెదపట్నం, కానూరు, తాల్లపాలెం, జె.వి.మోడి, జె.వి.పాలెం, మేకవారిపాలెం, గోపువానిపాలెం, బుద్దలపాలెం, పోతేపల్లి, మంగినపూడి, తవిసిపూడి, గోకవరం, సిరివెళ్ల పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

# 22 కోట్ల రూ.. ల ఫిల్టరైజేషన్ ప్లాంట్ కు ప్రారంభోత్సవం చేసిన మంత్రి పేర్ని నాని



**(విన్యూస్, మచిలీపట్నం) :** వచ్చే జులై రెండవ వారం నుంచి ప్రతి రోజూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన మచిలీపట్నం గొడుగుపేట కేశవరావు తోట ప్రాంతంలో 22 కోట్ల రూపాయల అమృత నిధులతో నిర్మించిన ఫిల్టరైజేషన్ ప్లాంట్ కు నిరాడంబరంగా ప్రారంభోత్సవం చేశారు. 22 మిలియన్ లీటర్ల నీటిని నిత్యం సుద్ధి చేసే ఈ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ , అమృత పథకం పనులు చాలా నత్తనడకన సాగాయని తానూ గత ఏడెనిమిది నెలలుగా కాంట్రాక్టర్ ను , ఇంజినీర్లను , డిపార్మెంట్ ను పరుగుపెట్టించడంతో తానూ అంచనా వేసిన దానికన్నా వారం రోజుల ముందుగానే ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ ను వినియోగంలోనికి తీసుకునిరావలన్నారు. ఈ వేసవికి పట్టణ ప్రజలకు ఆందునాటులోనికి జయప్రదంగా తీసుకురాగలిగేమని మంత్రి తెలిపారు. దీంతో పాటు 16 మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం గల పాత ఫిల్టర్లు సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలియచేస్తూ , ఈ రెండిటిని ఏకకాలంలో ఉపయోగిస్తే , కాలువలు వచ్చేసరికి మంచినీళ్ల చెరువు అడుగు అంచు భాగానికి చేరుకొనే ప్రమాదం ఉందని ఆయన వివరించారు.

జులై మొదటి వారంలో కాలువలకు నీళ్లు వస్తే , సమస్య ఉత్పన్నం కాదని ఒక వేళ రుతుపవనాలు ఆలస్యమై గోదావరీ పరివాహక ప్రాంతాలలో గత ఏడాది మాదిరిగా వర్షాలు కురవకపోతే, కాలువలు రాని పక్షంలో మంచినీటి చెరువులో నీటి మట్టాలు తగ్గిపోతాయని ప్రజలు ఇబ్బంది పడతారేమోననన్న దూరదృష్టితో ప్రస్తుతానికి రోజూ తాగునీరు ఇవ్వడం లేదన్నారు. మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలందరికి ప్రతిరోజూ సమృద్ధిగా స్వచ్ఛమైన తాగునీరు మరికొద్ది వారాలలో గంటసేపు సరఫరా చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు తెలిపారు. అలాగే సమీప భవిష్యత్తులో మోటార్ సహాయం అవసరం లేకుండా ఎంతో వత్తిడితో నీరు కుళాయిలలో రానున్నట్లు చెప్పారు. అన్ని వార్డులలో మరిన్ని నూతన రిజర్వాయర్లను ఏర్పాటు చేసేందుకు 25 కోట్ల రూపాయల అంచనాలతో ప్రణాళికలు రూపొందించి ముఖ్యమంత్రిక వద్దకు తీసుకెళ్లి వచ్చే ఏడాదికి మంజూరు చేయించనున్నట్లు మంత్రి పేర్ని నాని తెలిపారు. నిర్ణీత సమయానికన్నా ముందే పనులు వేగవంతంగా సమర్థవంతంగా పూర్తి చేసినందుకు మంత్రి పేర్ని నాని ఇంజినీర్లకు , అధికారులకు, సిబ్బందికి ఒక్కొక్కరికి డజను డజను బంగినపల్లి మామిడిపండ్లు చొప్పున మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్ శివరామకృష్ణ , మునిసిపల్ ఇంజినీర్ త్రినాధ్ బాబు, హెల్త్ డి ఇ రామ్ ప్రసాద్, ఎలెక్ట్రికల్ ఏ ఇ సాయి ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్లు పిల్లి ప్రసాద్, వర ప్రసాద్ , ఏ సి పి నాగ శాస్త్రులు , టౌన్ ప్లానింగ్ అధికారి రాజా బాబు , వాటర్ వర్క్స్ ఫిట్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ




**(విన్యూస్, మచిలీపట్నం) :** మచిలీపట్నం పాత రామన్నపేటలో వెంకటేశ్వర స్వామివారి సన్నిదిలో డాక్యుమెంట్ రైటర్ బాలాజీ ఆధ్వర్యంలో ఆల్ టింగ్ పనిచేస్తున్న డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, పివి ఫణి కుమార్, లంకె శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# 160 మంది పోలీస్ సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణీ



**(విన్యూస్, మచిలీపట్నం) :** దాతల సహకారంతో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్, క్లాస్ 4,స్వీపర్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లకు నిత్యావసర సరుకుల అందచేశారు. జిల్లా కోర్ట్ అడ్వకేట్ సుబ్బారావు వైయూఎన్‌వివి ఆర్థిక సహాయంతో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న సుమారు 160 మంది సిబ్బందికి నిత్యావసర సరుకులు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి ఎం.రవీంద్రనాథ్ బాబు అడిషనల్ ఎస్పీ సత్తిబాబు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణతో కలిసి అందజేశారు.

హెడ్ క్వార్టర్ లో ఉన్న స్లీపర్స్ క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అవుట్సోర్సింగ్ కు చెందిన మొత్తం 160 మంది సిబ్బందికి ఈ లాక్ డౌన్ కారణంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తన వంతు సహాయం అందించాలని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం అందించిన సుబ్బారావు కి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పేదలైన వారికి తన వంతు సహకారం అందించిన సుబ్బారావుకి ప్రత్యేక కృతజ్ఞతలు, మీరు అందించే సహాయం ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో చాలా ఉపయోగకరమైనదని ఆనందం వ్యక్తం చేశారు.

# కమలాపురంలో కూరగాయలు, గుడ్లు పంపిణీ



**(విన్యూస్, పెడన రూరల్) :** పెడన మండలం లో కమలాపురం పంచాయతీలో కూరగాయలు, గుడ్లు పంపిణీ చేసిన "జోగి రమేష్ "పర్యటించారు. పెడన శుక్రవార మండలం లో పర్యటించి కమలాపురం పంచాయితీలోఉప్పల కలవగుంట గ్రామ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంచాయితీ ప్రజలకి కూరగాయలు మరియు గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మద్యం షాపులను తక్షణం మూత వేయించండి..!



**(విన్యూస్, మచిలీపట్నం) :** కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తున్న తరుణంలో ప్రభుత్వం మద్యం దుకాణాలు తెరవటం సిగ్గు చేటు అంటూ తెలుగు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ నాయకత్వంలో తెలుగు మహిళలు మచిలీపట్నం ఆర్‌డిఓకి వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మద్యపాన నిషేదం అమలు చేసేందుకు ఇదే సరైన సమయం అన్నారు. మందుబాబులు లాక్ డౌన్ కారణంగా 40రోజుల పాటు మద్యం లేకుండా గడిపారని ఇలాగే మద్యం షాపులు తెరవకుండా మూత వేస్తే మందు బాబులు మద్యంకు దూరంగా ఉ ంటారన్నారు. అయితే మందు తాగకుండా మద్యం బాబులు ఉండగలరు కానీ మద్యం అమ్మకుండా ప్రభుత్వం నడవలేందని,సంపూర్ణ మద్య నిషేదం చేస్తానన్న జగనన్న హామీ గాల్లో కలసిందని ఆరోపించారు. మద్యం దుకాణాలు మూత వేయించాలి అని డిమాండ్ చేస్తూ ఆర్‌డిఓకి వినతిపత్రం పట్టణ తెలుగు మహిళల ఆధ్వర్యంలో అందజేసాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పి.విమల గాయత్రి, తలారి లీలావతి, భూపతి త్రిపుర, రాజ్యలక్ష్మి, లక్ష్మీ, పద్మ, లతీఫ్ ఉన్నిసా భేగం, వసంత, తదితర తెలుగు మహిళలతో పాటుగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.డి.యలియస్ బాషా, టిడిపి నాయకులు కొట్టే వెంకట్టరావు, పి.వి.ఫణి కుమార్, తలారి రాంబాబు, కొల్లేరు సత్యన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ జాయింట్ కలెక్టర్



**(విన్యూస్, మచిలీపట్నం) :** జిల్లాలో రైతులు ధాన్యం కొనుగోలు నిమిత్తం తమ సందేహాలు, ఇబ్బందులను నివృత్తి చేసుకొనేందుకు ప్రతి శనివారం నిర్వహించే డయల్ యువర్ జాయింట్ కలెక్టర్ కార్యక్రమం మే 9 వ తేది శనివారం నిర్వహించబడుతుందని జాయింట్ కలెక్టర్ డా.కె.మాధవీలత ఒక ప్రకటనలోతెలిపారు. జిల్లాలో వరి పండించిన రైతులు ధాన్యం కొనుగోలు లో ఏమైనా ఇబ్బందులు ఉన్న యెడల 0866 2577144 నెంబర్ కు 9-05-2020 శనివారం నిర్వహించే డయల్ యువర్ జాయింట్ కలెక్టర్ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల మధ్య సమయంలో సంప్రదించి రైతులు తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

# కరెంటు బిల్లులు సవరించాలి : బొల్లా వెంకన్న



**(విన్యూస్, మచిలీపట్నం) :** కరోనా లాక్‌డౌన్ కరణంగా రెండు నెలల కరెంటు రీడింగ్ ఒకే సారి తీయడం వలన స్లాబు రేట్లు మారి అధిక మొత్తంలో బిల్లులు రావడం జరుగుచున్న దృష్ట్యా, దీనిమిద ఎలక్ట్రికల్ అధికార్లు దిద్దు బాటు చర్యలు చేపట్టాలని రాష్ట్ర బిసి కార్పొరేషన్ మాజీ డైరక్టర్ బొల్లా వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికార్లను కోరారు. దాదాపు సుమారుగా ఒకటిన్నర నెలపైగా లాక్‌డౌన్ కారణంగా మీటర్ రిడింగ్ తీయక పోవడం వల్ల అధిక మొత్తంలో వచ్చిన బిల్లులను సవరించి పేద మధ్య తరగతి ప్రజలకు వెసులు బాటు కల్పించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

# తపసిపూడి గ్రామంలో నిత్యావసర వస్తువులు పంపిణీ



**(విన్యూస్, మచిలీపట్నం) :** మచిలీపట్నం నియోజకవర్గం తవిసిపూడి గ్రామంలో తోట రాము కుమారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో తపసిపూడి గ్రామంలో నిత్యావసర వస్తువులు కూరగాయలు మంచు నూనె కారం ఉల్లిపాయలు తదితర వస్తువులను పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి గోపీచంద్, కుంచే దుర్గాప్రసాద్ నాని, లంకె శేషగిరి తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుతున్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**(విన్యూస్, పెడన రూరల్) :** మండలంలోని కమలాపురం గ్రామంలో గ్రామ వై.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిక్కిశెట్టి రామస్వామి లాక్ డౌన్ సమయంలో పేద ప్రజల సహాయార్థం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి 10,000/- రూపాయల చెక్కును పెడన నియోజకవర్గ శాసన సభ్యులు జోగి రమేష్‌కి అందజేశారు.

# మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాల కిట్ పంపిణీ




**(విన్యూస్, పెడన రూరల్ ) :** మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరోనా లాక్ డౌన్ మొదలైనప్పటి నుంచి నిరంతరంగా కొనసాగు తున్న సేవా కార్యక్రమాలు శు క్రవారం మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల జరిగాయి. పెడన 4 వ వార్డుకి చెందిన అబ్దుల్ భారీ(60) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఏ పని చేసుకోలేక ఆదుకునే వారు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అబ్దుల్ భారీ గారికి రెండు నెలలకు సరిపడు మందులు మరియు బియ్యం,కూరగాయలు,నిత్యావసర సరుకులు కిట్ గా అందించారు. సరైన పనులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెడన 4 వ వార్డు,కట్లపల్లి,బోరపతిపాలెం లో 5 కుటుంబాలకు బియ్యం,నిత్యావసర సరుకులు,కూరగాయలు కిట్స్(ఒక్కో కిట్ సుమారు 1000/-) అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ మామిళ్ల ఈశ్వర్ కుమార్,సెక్రెటరీ మోతుకూరి వెంకటేష్,మొహమ్మద్ టిప్పు,అద్దంకి కొండబాబు, మోదుగుమూడి వ్యాదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం ఉటలు ధ్వంశం....

**(విన్యూస్, పులివెందుల) :** పులివెందుల ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం 450 లీటర్ల బెల్లం ఊట తయారుచేసే భట్టి ధ్వంసం చేయడంతోపాటు 20 లీటర్ల నాటు సారాను స్వాధీనపరుచుకున్నారు. వివరాల్లోకి వెళితే ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు అందిన సమాచారం మేరకుదాడులు నిర్వహించగా నగిరి గుట్టకు చెందిన కావేటి శ్రీనివాసులు ముదునూరు రింగ్ రోడ్డు సమీపంలో అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నాటు సారాను విక్రయిస్తు%శీ% డ గా అతన్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అలాగే ఉలిమెళ్ళ గ్రామం వద్ద నాలుగువందల లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మరియు ప్రొద్దుటూరు ప్రొహిభిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, సి ఐ సురేష్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 650 మందికి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ

**(విన్యూస్, కోడూరు) :** కోడూరు ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో 650 మందికి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేశారు. కోడూరు ఆర్సియం చర్చి ఆధ్వర్యంలో మండలంలోని 20 గ్రామాల్లో 650 మంది వృద్ధులు, వితంతువులకు బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పంపిణీ చేశారు. కోడూరు ఆర్. సి. ఎం విచారణ ప్రధాన గురువు కామ క్రీస్తురాజు ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది.



మండల పరిధిలోని 20 గ్రామాలకు చెందిన 650 నిరుపేద కుటుంబాలకు శుక్రవారం ఫాదర్ క్రీస్తురాజు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ కృష్ణలంకకు చెందిన మదర్ థెరిస్సా మఠం ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. నాగాయలంక మండలం లోని ఎదురుమొండి దీవుల్లో కూడా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఫాదర్ క్రీస్తురాజు తెలిపారు. అందుకు సహకరించిన దాతలు, పోలీసు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మహేష్ తో పాటు ఉపదేశకులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిన్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిన్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**LOANS**

HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**తక్కువధరకే ప్రకటనలు**

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**వి స్మార్ట్ యాడ్స్**

కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..

----------

సంప్రదించండి 9848667347

**LOANS**

BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**LOANS**

పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**అమ్మబడును**

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

# మాచర్లను మాచర్ల అర్బన్, రూరల్‌గా పరిశీలన చేయండి

## క్లస్టర్ కంటైన్‌మెంట్ జోన్ ఇవతల సడలింపులు ఇవ్వండి

**(విన్యూస్, మాచర్ల) :** మాచర్ల పట్టణంలో కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాక నెల రోజులు దాటినా రెడ్ జోన్ పేరిట అంక్షలు విధించటం సమంజసం కాదని ప్రజలు ముఖ్యంగా వ్యాపారులు వాపోతున్నారు. కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూసినప్పుడు అధికారులు పాజిటివ్ కేసు నమోదు అయిన ఇంటి చుట్టు 500 మీటర్లు ఏరియా వరకు ఎక్కడిక్కడ బ్యారికేటింగ్ చేసి పటిష్ట బందోబస్తు నిర్వహిస్తు లాక్ డౌన్ నిబంధనలను అమలు చేస్తున్నారు. అదె విధంగా పాజిటివ్ కేసు నమోదు అయిన ఇంటి చుట్టు 3కిలో మీటర్ల (టౌన్స్‌లో)బఫర్ జోన్‌గా ఏర్పాటు చేసి, ఇక్కడ పాలు, కూరగాయలు, నిత్యవసర వస్తువులను సేకరించుకునేందుకు ఉదయం పూట 6 గంటల నుండి 9 గంటల వరకు సడలింపు ఇస్తున్నారు. అయితే మాచర్ల టౌన్‌లో ఏప్రియల్ 2వ తేదిన ఆఖరి కరోనా పాజిటివ్ కేసు నమోదు అయినది. ఆ తరువాత ఇప్పటి వరకు అధికారుల ముందుస్తు చర్యల వలన ఎలాంటి కేసులు నమోదు కాలేదు. మాచర్ల టౌన్‌లో కరోనా పాజిటివ్ రోగులు,అనుమానితులు అందరు నెగిటివ్ రిపోర్ట్సుతో తిరిగి వచ్చి హౌస్ క్వారంటైన్ అయినారు. మాచర్ల రూరల్‌లో మాత్రం షుమారు 13 కిలోమీటర్ల అవతల కొప్పునూరులో 3 పాజిటివ్ కేసులు నమోదు కావటంతో వారిని ఎన్.ఆర్.ఐ ఐసోలేషన్ వార్డుకు పంపి చికిత్స ఇప్పిస్తున్నారు.అక్కడ కంటైన్‌మెంట్ జోన్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం మాచర్ల టౌన్‌లో పరిస్థితులు పూర్తి అదుపులో ఉన్నాయి. ఈ దశలో లాక్ డౌన్ నిబంధనల సడలింపులు కోసం వ్యాపారులు ఎదురు చూస్తున్నారు. షాపు అద్దెలు, ఇళ్ళ అద్దెలు, ఇంటి ఖర్చులు, గుమస్తాల జీతాలు, బకాయిలపై వడ్డీలు, పెట్టుబడుల సేకరణ, షాపుల నిర్వహణ, ఇంటి నిర్వహణ ఖర్చులు, బ్యాంక్‌ల కిస్తీలు,రావలసిన పద్దులు, ఇవ్వాలసిన పద్దులు ఇలా అనేక ఆర్ధిక అవసరాలు వ్యాపారులను ఆందోళనలో పడవేస్తున్నాయి. ఇవి కాక కోన్ని షాపులలో సీజన్ సరుకులు సీజన్ దాటితే ఏడాది పాటు వాటిని కాపాడు కోవాల్సి వస్తుంది. మరి కోన్ని షాపులలో సేల్ విషయంలో తేదిలు ముగిసేవి, సరుకులు గడ్డ కట్టేవి, కుళ్ళిపోయేవి, నాణ్యత లోపించేవి ఇలా అనేక అంశాలు వ్యాపారులకు చెమట పట్టిస్తున్నాయి. అవసరం అనుకుంటే ఎంతటి త్యాగానికైనా సిద్ధం కావాలసిందే. కాని అవసరం లేకపోయినా నష్టపోవటం అంటే ఎలా అంటు వ్యాపారులు వాపాతున్నారు. ప్రస్తుతం కట్టడి ప్రాంతంగా ఉన్న క్లస్టర్ కంటైన్‌మెంట్ ప్రాంతం ఇవతలి వైపున ఉన్న వారందరు వ్యాపార లావాదేవిలు నిర్వహించేందుకు అవకాశం కల్పించేందుకు స్థానిక, జిల్లా అధికారులు తమ గోడు అలకించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మద్యం అమ్మకాలు నిలిపివేయాలని వినతి

**(విన్యూన్, కోడూరు) :** కోవిడ్ లాక్ డౌన్ నేపథ్యంలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని కోడూరు మండలం తాసిల్దార్ లతీఫ్ పాషకి వినతి పత్రం అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం లాక్ డౌన్



సమయంలో డబ్బు కోసం మద్యం అమ్మకాలు ప్రారంభించడం చాలా బాధాకరమైన విషయమని మద్యం అమ్మకాలను ఖండిస్తూ శుక్రవారం మండల తాసిల్దార్ లతీఫ్ పాషా కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలి బుద్ధప్రసాద్ అల్లుడు శీలం అశ్విని కోడూరు మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి అభ్యర్థి బండే శ్రీనివాస్ ఎంపీపీ అభ్యర్థి బడే భావన్నారాయణ జరుగు వెంకటేశ్వరావు చింతల రమేష్ తోట శ్రీనివాసరావు నరసింహారావు చిన్నబాబు బండే వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ కు సాటిరారు ఎవ్వరూ : డాక్టర్ దుట్టా

**(విన్యూస్, హనుమాన్‌జంక్షన్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ ఎల్.జి.పాలిమార్స్ కర్మాగారంలో జరిగిన సంఘటనకు స్పందించిన తీరు దేశం యావత్తు అభినందిస్తోందని వై.ఎస్.ఆర్.పార్టీ రాష్ట్ర పొలిటికల్ ఎడ్వైజరి కమీటీ సభ్యులు డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాపులపాడు మండలానికి పంపించిన మాస్క్ లను ఆయన శుక్రవారం మండలకేంద్రమైన బాపులపాడు లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం మృతులకు కోటి రూపాయలు పరిహారం ప్రకటించటం అలాగే అనేక సదుపాయాలు కల్పించటం జగన్మోహన్ రెడ్డి కి మరొకరు సాటిరారన్నారు.ఇంత నష్టపరిహారం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించలేదన్నారు జగన్ మానవత్వాన్ని మరోసారి నిరూపించారని అన్నారు.కరోనా పాజిటివ్ ల సంఖ్య రోజు రోజు పెరుగుతున్నప్పటికి కోవిడ్ సెంటర్లలో లక్ష బెడ్ లను ఇప్పటికే ఏర్పాటుచేయటం,ఇంటింటికి మాస్క్ లు పంపిణిచేయటం గొప్ప విషయమని అన్నారు.కరోనా లాక్ డౌన్ ప్రకటించిననాటి నుండి వై.ఎస్.ఆర్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పేదలకు ఆహారపోట్లాలు,నిత్యావసర సరకులు పంపిణి చేస్తుంటే పార్టీమీదే బురదజల్లే పనులు ప్రతిపక్షాలు చేయటం దురదృష్టకరమని అన్నారు. పంపిణీ కార్యక్రమంలో బాపులపాడు ఎం.డి.ఓ. ఆర్.కేశవరెడ్డి,మండల పార్టీ ప్రెసిడెంట్ దుట్టా శివన్నారాయణ,అడపా అంజిబాబు,బాపులపాడు ఇ.ఓ. బి.ఎస్.ఆర్.అంజనేయులు, కానుమోలు సొసైటీ అధ్యక్షుడు చిన్నాల గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ బుద్ధుని బోధనలు అనుసరణీయం..

**(విన్యూస్, నెల్లూరు) :** బుద్ధుని జననం ఆయన జ్ఞానోదయం ఆయన మహా పరినిర్యాణం వైశాఖ పౌర్ణమి రోజున అని ఆయన బోధనలు విశ్వమానవాళికి అనుసరణీయమని నెల్లూరు జిల్లా కావలి బుద్ధ విహార్ నిర్వాహకులు పి. జయప్రకాష్ అన్నారు వైశాఖ పౌర్ణమి సందర్భంగా కావలి అంబేద్కర్ నగర్ లోని బుద్ధ విహార్ లో బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు సామాజిక దూరం పాటిస్తూ బుద్ధ విహార్ లోని పిల్లలతో బుద్ధ వందనాలు పంచశీల తో ఘనంగా ఈ కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ నిర్వాహకులు పి.పుల్లయ్య బుద్ది ఇతర బుద్ధ విహార్ పెద్దలు మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# గృహ విద్యుత్ బిల్లుల రాకతో వినియోగదారులకు భారీ షాక్

**(వి న్యూస్ ఆగిరిపల్లి):** కరోనా ప్రభావంతో లాక్ డౌన్ అమలులో ఉన్న కారణంగా గృహ విద్యుత్ వినియోగానికి సంభందించి గత నెలలో మీటర్ రీడింగ్ తీయలేదు. అంతకు ముందు వచ్చిన బిల్లు ఆధారంగా విద్యుత్ చార్జీలు కట్టించుకొన్నారు.అంతవరకు బాగానే ఉంది.ఇపుడు సిబ్బంది వచ్చి మీటర్ రీడింగ్ తీసి వినియోగదారులకు బిల్లులు ఇవ్వటంతో వారు కరెంట్ షాక్ తగిలినట్లు బెంబేలెత్తి పోతున్నారు.ఎప్పుడు వందలలో వచ్చే కరెంటు బిల్లులు ఒక్కసారిగా వేల రూపాయలలో రావటంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. అదేలా జరిగిందంటే విద్యుత్ శాఖ మార్చి నెలలో వాడిన విద్యుత్ ను ఏప్రియల్ నెలలో రీడింగ్ తీసివుంటే బిల్లు సాధారణంగా వచ్చేది. ఆ నెలలో రీడింగ్ తీయకుండా మార్చి, ఏప్రియల్ నెలలు కలిపి మే నెలలో తీయటం కారణంగా బిల్లులు తడిసి మోపిడయ్యాయి. ఎందుకంటే విద్యుత్ వాడకం యూనిట్లను బట్టి లెక్కిస్తారు. బిల్లు 50 యూనిట్ల వరకు ఒక రేటు, అది దాటి 100 యూనిట్లు వరకు ఒక రేటు, వంద యూనిట్లు దాటితే ఒక రేటు ఇలా స్లాబ్ సిస్టం అమలు చేస్తున్నారు.ఇప్పుడు రెండు నెలలు కలిపి రీడింగ్ తీయటం వలన యూనిట్లు పెరిగి స్లాబ్ సిస్టంలో బిల్లులు మూడింతలు అయ్యాయి.దీనికి వినియోగదారులు నెత్తి నోరు బాదుకుంటున్నారు.నెల నెల రీడింగ్ తీయకపోవటం విద్యుత్ శాఖ తప్పు.ఆ తప్పుకు మేమెలా పెనాల్టీ కట్టాలి అంటూ మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సైతం ఇదే విధంగా బిల్లులు రావటం తో ప్రజలు తీవ్ర అగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి బిల్లులు విషయమై వినియోగదారులకు న్యాయం చేయాలనీ కోరుతున్నారు.

# ఇంట్లోనే వుండండి.. సురక్షితంగా వుండండి: చినబాబు

**(వి న్యూస్, బంటుమిల్లి):** ప్రస్తుతం కరోనా మహమ్మరి రాష్ట్రంలో రోజు రొజు కి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా యిళ్ళకే పరిమితమవ్వాలని , కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తిసుకున్న లాక్ డౌన్ నిర్ణయన్ని గౌరవించాలని రాష్ట్ర వైసిపి యువజన విభాగం ప్రదాన కార్యదర్శి , సహాయత ట్రస్టు అధినేత , బంటుమిల్లి మండల ఎంపీపీ అభ్యర్థి వెలివేల చినబాబు పిలుపునిచ్చారు . శుక్రవారం బంటుమిల్లి మండలంలోని రామవరపు మోడీ గ్రామంలో వైసిపి శ్రేణులతో కలిసి గ్రామస్తులకు కాయగూరల పంపిణి చెసారు . ఈ సందర్బముగా చినబాబు మాట్లడుతూ ముఖ్యమంత్రి జగనన్న , పెడన శాసన సభ్యులు జోగి రమేశ్ ఆదేశాలతో మండలం లొని ప్రజలు నిత్యావసరాల కోసం రోడ్లెక్కకూడదనే ఆశయంతో మండలం మొత్తం కాయగూరలు , నిత్యావసరాలు , మాస్కులు , శానిటైజర్లు పంపిణీని ప్రారంభించామని ఆ ప్రక్రియలో భాగంగానే ఈ రొజు రామావరపు మోడి గ్రామంలో పంపిణి చేపట్టామని అన్నారు . ఈ కార్యక్రమంలో మలిశెట్టి రాజబాబు , పాలడుగుల బాబురావు , పట్టపు బుజ్జి ,ఓడిమి చిన్నారి బాబు , ఏకుల శివ , పడమట శివ , అర్జా మంచి , పాము పుష్ప , కొప్పర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నరు

# వాకర్స్ క్లబ్ ఆద్వర్యంలో నిత్యవసరాల పంపిణి

**(విన్యూన్, మాచర్ల) :** స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో రేషన్ కార్డులు లేని 20 కుటుంబాల వారికి బియ్యం, నిత్యవసరాలను పంపిణి చేశారు. వినాయకుని గుట్ట, నెహ్రూనగర్ ప్రాంతాలలో



రేషన్ కార్డు లేకపోవటం వలన ప్రభుత్వ సహయం అందక ఇబ్బంది పడుతున్న వారికి గుంటూరులోని బుట్టా రమేష్ శారద సారీ హౌస్ వారి ఆర్ధిక సహకారంతో బియ్యం, కందిపప్పు, కిరాణా సరుకులు పంపిణి చేశారు. కార్యక్రమంలో గోపవరపు నాగేశ్వరరావు, బోడ్డు చెంచిరెడ్డి, రంగా ఆంజనేయులు, పోలూరి శ్రీనివాసరావు, ఆచారి, ఇమ్మడిశెట్టి ప్రసాదు, కర్నాటి వాసు, గుండా నాగేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

# 200 కుటుంబాలకు నిత్యవసరాలను పంపిణి చేసిన అర్బన్ ఎస్.ఐ మోహన్

**(విన్యూస్, మాచర్ల) :** అర్బన్ ఎస్.ఐ మోహన్ కుమార్తె వేదాంషిక మొదటి పుట్టిన రోజును పురస్కరించుకుని పట్టణంలోని పలువురు నిరుపేదలకు నిత్యవసరాలను శుక్రవారం పంపిణి చేశారు. లాక్ డౌన్ సందర్భంగా గత 45 రోజులుగా కరోనా ప్రభావంతో పనులు లేక, ఉపాధి కోల్పోయి, ఇబ్బంది పడుతున్న ,చెంచు,



యానాది, లెప్రసీ కాలనీలోని 200 పేద కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, వుల్లిగడ్డలు, నూనె, కూరగాయలు తదితర నిత్యవసరాలను పంపిణి చేశారు. చక్కా రాజేష్ తదితరులు సహకారంతో మా పాప పుట్టినరోజున సేవా కార్యక్రమం చేయటం పట్ల ఆనందం ఉందని అర్బన్ ఎస్.ఐ మోహన్ తెలిపారు.

# నిరుపేదలకు భోజనం పంపిణీ

**(విన్యూస్, బాపట్ల) :** బాపట్లలో ఆకలితో అలమటిస్తున్న నిరు పేద లకు భోజనం సోమేశ్వర దేవస్థానం చైర్మన్ బూర్లె రామ సుబ్బారావు అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సప్లయర్స్ చామర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ కాలువ ద్వారా 5.5 టి.ఎం.సి ల నీటిని విడుదల

**(విన్యూస్, మార్కాపురం) :** జిల్లాలో త్రాగునీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ కాలువ ద్వారా 5.5 టి.ఎం.సి ల నీటిని విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పోల భాస్కర్ వెల్లడించారు. శుక్రవారం త్రిపురాంత కం మండలంలోని దుపాడు ,వై.పాలెం , మార్కాపురం ,త్రాగునీటి పధకాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ పోల భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నాగార్జున సాగర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడము జరిగిందన్నారు.నాగార్జున సాగర్ కాలువ ద్వారా విడుదల అయ్యే నీటిని వృద్ధా కాకుండా సాగర్ కాలువ క్రింద ఉన్న నోటిఫైడ్ మరియు నాన్ నోటిఫైడ్ చెరువు లను త్రాగునీటి పధకాలను పూర్తి స్థాయిలో నింపాలన్నారు.ప్రకాశము జిల్లాలో పశ్చిమ ప్రాంతాల్లో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా దూపాడు,చంద వరము, వై.పాలెం త్రాగు నీటి పధకాలను వేగవంతంగా నింపడానికి చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.నాగార్జున సాగర్ కాలువ ద్వారా విడుదల చేసిన నీటిని ఇతర అవసరాలకు మళ్లీంచకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సాగర్ కాలువ నీటిని చివరి గ్రామాల్లో కి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సాగర్ కాలువ ద్వారా 15 రోజుల పాటు నీటి సరఫరా అవుతుందన్నారు. సాగర్ కాలువ నుంచి వచ్చే ఒక్క నీటి బొట్టుని కూడ వృద్ధా కాకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.సాగర్ కాలువ ద్వారా జిల్లా సరి హద్దులో ఎంత నీరు వస్తుందని ఇరిగేషన్ అధికారులను ఆయనఅడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్.ఇ రెడ్డయ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ సంజీవ రెడ్డి, మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.శేషి రెడ్డి, త్రిపురాంత కం తహసీల్దార్ జయపాల్, ఇరిగేషన్ , గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల నిత్యావసరాలు లాక్కోవడం హేయమైన చర్య

**(విన్యూస్, నెల్లూరు) :** కరోనా వైరస వ్యాప్తి నివారణలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అమలవుతున్న లాక్ డౌన్లో జిల్లాలో గల మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లోని ఆదివాసీ గిరిజనులకు ప్రభుత్వం ద్వారా పోలీసు వారు అందజేస్తున్న నిత్యావసరాలను మావోయిస్టులు దౌర్జన్యం చేసి వారి వద్ద నుండి లాక్కోవడం హేయమైన చర్య.సాధారణ సమయాల్లో మాదిరిగానే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా గుత్తికోయ ప్రజలను మావోయిస్టులు ఇబ్బందులకు గురి చేయడం చాలా బాధాకరం.లాక్ డౌన్ కారణంగా ఎలాంటి పనులు లేక,నిత్యావసరాలు దొరకక ఇబ్బందులు పడుతున్న గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న వస్తువులను బెదిరించి తీసువడం వలన గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.చర్ల మరియు దుమ్ముగూడెం మండలాల్లోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు మాత్రమే కాకుండా చర్ల మార్కెట్ పై ఆధారపడే చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన పూజారి కాంఖేర్ లాంటి గుత్తికోయ గ్రామాలలో లాక్ డౌన్ ప్రారంభమైనప్పటి నుండి పోలీసు వారు నిత్యావసరాలను అందిస్తున్నారు.మావోయిస్టులు పోలీసు వారు అందిస్తున్న నిత్యావసర వస్తువులను బలవంతంగా లాక్కొంటున్నారు.మావోయిస్టులు గిరిజనులకు కలుగజేసే ఇబ్బందులు గురించి మాకు ఎప్పటికప్పుడు సమాచారం అందుతున్నది.

# కోడూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 500 మందికి మాస్కులు పంపిణీ

**(విన్యూన్, కోడూరు) :** కోడూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 500 మంది ప్రజలకు నాణ్యమైన మాస్క్ లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ పి రమేష్ పాల్గొని మాస్కూలు




పంపిణీ చేశారు. ప్రెస్ క్లబ్ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోట ఠాగూర్ అమరేంద్ర, కొండవీటి సురేష్, ప్రెస్ క్లబ్ సభ్యులు జొన్న రవిశంకర్ పెరవలి రవి శేఖర్ దోవ గోవర్ధన్ పోతేపల్లి శ్రీనివాసరావు రామాను శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వి న్యూస్



# జీవిత సత్యాలు

**(విన్యూస్, మచిలీవట్నం) :** మనిషిని పోలిన మనిషి వుండచ్చేమో గాని ఏమనిషి జీవితాన్ని మరోమనిషి జీవితం తో పోల్చలేము యేవో కొన్ని సంఘటనల విషయంలో కలవచ్చు అది అంతవరకే ఒక పుస్తకాన్ని తీసుకుంటే పుస్తకం లో ఎన్ని పేజీలు ఉంటే అన్ని పేజీలలో వేరే వేరే విషయాలు ఉంటాయి అయితే ఒక విషయానికి మరో విషయానికి సంభంధం ఉండవచ్చు మనిషి జీవితం కూడా అంతే ఒక్కక్కల్ల జీవితం వొక్కక్కల ఉంటుంది ఎదో సినిమా పాటలో చెప్పినట్టు అనుకోవడమే మనిషి పని జరిగేవి జరుగుతూనే ఉంటాయి ఒకరికి పుట్టగానే తల్లిని కోల్పోవచ్చు లేదా బాల్యంలోనే తల్లిని కోల్పోవచ్చు ఒక్కక్కసారి తండ్రిని కోల్పోవచ్చు లేదా తల్లితండ్రుఇద్దరినీ కోల్పోవచ్చు వారి ప్రేమను రుచి చూడలేకపోవచ్చు అలాగే పెరుగుతున్నప్పుడు సోదరసోదరిమణులను పెళ్లయ్యాక తక్కువ టైంలోనో జీవితంమధ్యలోనో భార్యను భర్తకాని భర్త భార్యను కానీ కోల్పోవచ్చు కొన్ని మనచేతులలో వుండవు వున్నా మనం అలాజరగ కుండా ప్రయత్నం మాత్రమే చెయ్యగలం ఫలితం ఆ భగవంతుని చేతిలో ఉంటుంది ఆయన ఆజ్ఞను సిరస పాలించడమే మన వంతు ఏది ఏమైనా మనంతట మనం సహజంగా చనిపోయేవరకు (వ్యాధులు తగ్గడానికి మన ప్రయత్నం మనం తప్పక చేస్తూ) బ్రతకడం మన ధర్మము ఇంతలోపు మన కర్తవ్యాన్ని బాధ్యతలను తీర్చుకోవడం మన విధి మనం బ్రతికినంత కాలం మనం సంతోషంగా ఉండటం మన ద్వారా పదిమందికి మంచి చేస్తూ సంతోషాన్ని పంచడం మన కర్తవ్యం కాలమే గాయాలను మానుపుతుంది అని తెలుసుకుని జరిగిన భాధాకరమైన సంఘటనలను మర్చిపోవడం అలవాటుచేసుకుని జీబితంలో ముందుకి వెళ్తూ వీలైనంత వరకు ఆనందంగా వుంటూ మీ బంధువులను స్నేహితులను ఆనందంగా ఉంచండి వారికి కావలసినది ప్రేమతో అందించండి మీకు కావలసింది ప్రేమతో పొందండి మనం వున్నా లేకపోయినా కలకాలం మనల్ని సజీవంగా ఉంచేవి మనం చేసిన మంచి పనులే అని గ్రహించండి



బి.మల్లిఖార్జున దీక్షిత్
కౌన్సిలింగ్ సైకాలజిస్ట్

# ప్రతి ఒక్కరు మాస్క్ లేకుండా బయటకు రావద్దు...: ఎస్ ఐ హాజీవల్లి

**(విన్యూస్, పులివెందుల) :** కరోనా వ్యాప్తి నివారణకు ప్రతిఒక్కరు లాక్ డౌన్ లో ఇంటిలోనే ఉండాలని ఏ ఒక్కరు అనవసరం గా బయటకు రావద్దు అని పల్లెల నుండి పట్టణానికి వస్తున్న ప్రజానీకానికి ఎస్ ఐ హాజీవల్లి అవగాహన కల్పిస్తూ ఒకవేళ అత్యవసర, తప్పనిసరిగా రావలసిన పరిస్థితిలో ప్రతి ఒక్కరు మాస్క్ తప్పనిసరి ధరించి రావాలని,ప్రతి 20 నిమిషాలకు తరచుగా చేతులను శానిటైజర్ లేదా సబ్బుతో శుభ్రం చేసుకోవాలని,గుంపులు గుంపులు గా ఎక్కడ ఉండకూడదు అని లింగాల



ఎస్ ఐ హాజీవల్లి అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాస్క్ లేకుండా బయటకు వస్తున్న వారికి స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో మాస్క్ లు ఇచ్చి వారికి తగు జాగ్రత్తలు చెబుతూ సామాజిక దూరం పాటించాలని కరోనా రహిత పులివెందుల, గ్రీన్ జోన్ పులివెందుల ప్రాంతం గా ఉండేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, వాలంటీర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మధు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉదయం టిఫిన్ ఏర్పాట్లు..

**(విన్యూస్, పులివెందుల) :** కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో ప్రపంచ దేశాలను మహమ్మారి లాగ అంటుకుని పట్టి పీడిస్తున్న కరోనా వైరస్ ను పారద్రోలడానికి అహర్నిశలు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం ఉదయం టిఫిన్ వసతి ని దాడి తోట మధు వారి సొంత నిధులతో టిఫిన్ ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టువంటి మున్సిపల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి , చేతుల మీదుగా టిఫిన్ కార్యక్రమాలను ప్రారంభించారు . ఈ సందర్భంగా దాడి తోటమధు మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్నటువంటి విపత్కర పరిస్థితులలో పారిశుద్ధ కార్మికులు చేస్తున్నటువంటి శ్రమ విలువ కట్టలేనిదని, పారిశుద్ధ సిబ్బందికి తమ వంతు సహకారం గా ఉదయం టిఫిన్ కార్యక్రమాలను అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా గత రెండు రోజుల కిందట పోలీస్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు భోజన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బాగంగా మున్సిపల్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చేర్మన్ అభ్యర్థి వరప్రసాద్, మాట్లాడుతూ కరోనా నివారణ చర్యల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ కార్యక్రమాలను చేపట్టి నటువంటి దాడి తోట మధు గతంలో కూడా పోలీసులకు , పారిశుద్ధ్య కార్మికులకు భోజనాలు అందించడం జరిగిందని, వెంటనే మళ్ళీ ఇంకొక రోజు ఉదయం పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ సౌకర్యాన్ని కల్పించిన మధు అభినందనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వైయస్సార్సీపి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, 26 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పద్మనాభ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# షాలేము చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**(విన్యూస్, పులివెందుల) :** కోవిడ్ 19 విపత్తు లో కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు లాక్ డౌన్ లో ఉంటూ జీవనానికి ఇబ్బంది పడుతున్న చిన్నకొండారెడ్డి కాలనీ లోని 55 నిరుపేద కుటుంబాలకు షాలేము చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు రవీంద్ర రెడ్డి, ఓబుల్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు యేసు రత్నం, సచివాలయం అడ్మిన్ రామాంజి, వాలంటీర్ లు నవీన్, అజయ్, జయశ్రీ, రవళి, ఉత్తరకుమారి, హరీఫా, రామేశ్వరి, ఇలియాజ్, పవన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు 'పగ' బారిన ఆకుగా మారిన పొగాకు..

## కరోన ప్రభావంతో ఆగిన పొగాకు వేలం కేంద్రాలు..

## నిల్వ ఉంచలేక ఇబ్బందులు పడుతున్న పొగాకు రైతులు ..

**(విన్యూస్, మర్రిపాడు) :** మర్రిపాడు మండలం లోని మెట్ట ప్రాంత పొగాకు రైతులను ప్రకృతి పగబట్టి కొంత మేర నష్టపరిస్తే కరుణ లేని కరోన కర్ఫ్యూ వచ్చి పొగాకు రైతు ను తీవ్ర సక్షోభంలో ముంచింది





ప్రతికూల వాతారణ పరిస్థితుల్లో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పొగాకు పండించిన రైతులు తమ పంటను అమ్ముకోలేక దిక్కుతోచని స్థితిలో విలవిల్లాడుతున్నారనిమండలం లోని పొగాకు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కరోనా మహమ్మారి నియంత్రణ కోసం చేపట్టిన లాక్డౌన్ కారణంగా పొగాకు వేలం కేంద్రాలు నిలిచిపోయిన నేపథ్యంలో ఇప్పుడు రై తులను ఆదుకోవాల్సిన బాధ్యత బోర్డు అధికారులు మరియు కేంద్రంపై ఉందని అభిప్రాయపడ్డారు. అందువలన పొగాకు రైతులను ఆదుకోడానికి పొగాకు బోర్డు అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మండల రైతాంగం పొంగూరు సుబ్బారెడ్డి(విశ్రాంత టీచర్) విజ్ఞప్తిచేస్తున్నారు.

ప్రస్తుతం మర్రిపాడు మండల చుట్టు ప్రక్కల గ్రామలైన పొంగూరు, తిక్కవరం,పల్లవోలు ఇలా పలు గ్రామాల రైతులు ఈ విషయమై తన అభిప్రాయాలను తెలిపారు. పొగాకు రైతు సంక్షేమ నిధి నుండి ప్రతి బ్యారన్ రైతుకు రూ. 50 వేలు వంతున తక్షణ ఆర్ధికసాయం అందించాలని డిమాండ్చేశారు. బ్యాంకులలో డిపాజిట్ రూపంలో ఉన్న ఆ నిధిని ఇప్పుడు రైతు సంక్షేమం కోసం తప్పనిసరిగా వినియోగించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. తక్షణ సాయం కింద రైతుకు ఇచ్చిన మొత్తాన్ని వేలం కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేసినప్పుడు ఆ మొత్తాన్ని పొగాకు బోర్డు తిరిగి రాబట్టుకోవచ్చునని అన్నారు. పొగాకు పండించడం కోసం ఉన్నదంతా ఖర్చుపెట్టి అప్పులపాలైన రైతుకు ఆర్థిక సాయం అందించడం వలన ఎంతో స్వాంత్వన చేకూరుతుందని రైతులు కోరుతున్నారు.

లాక్డౌన్ కారణంగా మూతపడిన పొగాకు వేలం కేంద్రాలను వెంటనే మళ్ళీ ప్రారంభించాలని మండలం లోని పొగాకు రైతులు కోరారు. సాధారణంగా ఫిబ్రవరిలో ప్రారంభం కావలసిన వేలం కేద్రాలు ప్రతికూల వాతవరణ పరిస్థితుల కారణంగా నెలరోజులు ఆలస్యంగా మార్చిలో ప్రారంభమయ్యాయని అన్నారు. కొనుగోళ్ళు వేగం పుంజుకుంటున్న దశలో అనూహ్యంగా కరోనా మహమ్మారి కారణంగా వేలం కేంద్రాలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సంబంధ కార్యక్రమాలకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తున్న నేపథ్యంలో పొగాకు రైతు గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకోసం వేలం కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తిచేశారు. ఇటీవల వేలం ప్రారంభించాలని డి.సి పల్లి కి వచ్చిన అధికారుల కు కొంత కరోన కట్టడితో ఇబ్బంది కలిగిన దృశ్య నిలుపుదల కారణం చూపించారు కానీ ప్రస్తుతం
బోర్డు ఉండే గ్రామం సేఫ్ జోన్ కావడంతో పొగాకు కొనుగోలు కు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తుంది.కనుక
తగిన జాగ్రత్తలు తీసుకొని వేలం కేంద్రాలు నిర్వహించడం వలన రైతు మరింత నష్టపోకుండా ఉంటారని పొగాకు రైతులు అంటున్నారు. పండించిన పొగాకు ఇంటి వద్ద నిల్వ ఉండడం వల్ల కాలం గడిచే కొద్ది రంగు మారే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. అందువలన రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కకుండా పోతుందని అన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వెంటనే వేలం కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్చేశారు.

ఈ విషయంలో డి.సి.పల్లి బోర్డ్ సూపర్డెంట్ దేవనంద్ వెంటనే జోక్యం చేసుకొని వ్యవహారాన్ని చక్కదిద్దాల్సిన బాధ్యత ఉందని అన్నారు. వేలం కేంద్రాలను ప్రారంభించే దిశగా పొగాకు బోర్డు వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా రైతు సంఘము అధ్యక్షులు మూలి వెంగయ్య కొద్దీ రోజుల క్రితం రైతులతో కలిసి మండల తహసీల్దార్ డి.వి.సుధాకర్ కు వినతి పత్రం సమర్పించి డిమాండ్చేశారు. ఈ విషయమై పొగాకు రైతులు పై ప్రజా ప్రతినిధులు దయచూపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారబించాలని మండలంలోని పొగాకు రైతులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పచ్చిరొట్ట పైర్లతో భూమిలో సారవంతాన్ని పెంపొందించవచ్చు

**(విన్యూస్, మండవల్లి) :** పచ్చిరొట్ట పైర్లతో భూమిలో సారవంతాన్ని పెంపొందించవచ్చని వ్యవసాయాధికారిణి జరీనా అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రబీ సాగు పూర్తయినందున రైతాంగం తొలకరికి ముందే పచ్చిరొట్ట పైర్లను పెంచి పూత దశలో భూమిలో కలియదున్నాలని ఏవో రైతాంగానికి సూచించారు.జీలుగ విత్తనాలు 50 శాతం రాయితీ పై సిద్ధంగా ఉన్నాయని కావాల్సిన రైతులు తమ వివరాలను గ్రామవ్యవసాయ సహాయకుల వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని ఏవో కోరారు. కేజీ ధర 59 కాగా రైతు సగం ధర చెల్లిస్తే సరిపోతుందని ఏవో తెలిపారు.



# ఎస్టీ కాలనీలో నిత్యావసర సరుకుల పంపిణీ

**( విన్యూస్ , పొన్నూరు ) :** లాక్ డౌన్ నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్టీ కాలనీ వాసులకు శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొద్దులూరి రాంగారావు నాయకత్వం లో నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొద్దులూరి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య పిలుపు మేరకు నిత్యం పొన్నూరు పట్టణంలో నిత్యావసర వస్తువుల పంపిణీ జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు గెరా సంజీవ్, షేక్ జాఫర్, కొల్లేరు శ్రీనివాసరావు, ఇన గంటి సుబ్బారావు, వి.రాంప్రసాద్, యాజలి అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధ మహిళలకు దేవాంగ యువత వితరణ

**(విన్యూస్,పెడన) :** పేదలకు దేవాంగ యువత ఎప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ పట్టణంలో 23వ వార్డు కు చెందిన కుర్మా కొండమ్మ మరియు పింజల మీనాక్షి అనే ఒంటరి వృద్ధులకు నెలకు సరిపడా అత్యవసర సరుకులతో పాటు వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఊటుకూరి సుధీర్ వి .వర ప్రసాద్ పుచ్చల సుబ్రహ్మణ్యం ఎర్ర కిషోర్ ఎక్కల శ్యామలరావు ఎర్ర మధు తదితరులు ఉన్నారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**( విన్యూస్ , పొన్నూరు ) :** పొన్నూరు మండలంలోని జడవల్లి గ్రామంలో ఇటీవల పిడుగుపాటు కు మృతి చెందిన మిక్కిలి ప్రకాశరావు కుటుంబానికి సంఘం డెయిరీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ రూ. 10000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పలువురు తెలుగుదేశం నాయకులు ఆయన వెంట ఉన్నారు. అలాగే స్థానిక నిడుబ్రోలు లో తెలుగుదేశం కార్యకర్త నన్నపనేని మల్లి ఆగస్మాత్తుగా మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను కూడా ధూళిపాళ్ల పరామర్శించి తన ప్రగాఢ సంతాప సానుభూతులు తెలిపారు.



# దాహంతో గొంతెండిపోతున్న పిడుగురాళ్ల పట్టణ ప్రజలు.....

## సొంత ఇళ్లలో ట్యాంకులు నింపుకొంటున్న కొంతమంది మున్సిపల్ సిబ్బంది.....

## ఇదేమని ప్రశ్నించిన వారిపై దురుసుగా తెగబడుతున్న వైనం

**(విన్యూస్. పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలో మండు వేసవికాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా చేయాల్సిన పిడుగురాళ్ల మునిసిపల్ సిబ్బంది తమ సొంత గృహాలకు వాడుకొంటున్న వైనం. పట్టణంలోని పల్నాడు ఆస్పత్రి పక్క బజారులో గృహాలకు సరఫరా చేయాల్సిన మంచినీటిని కొందరు సిబ్బంది తమ సొంత గృహాలకు మరియు డబ్బులకు అమ్ముకొంటున్నారని నిమ్మతోట దగ్గర గృహాల వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మా ఇష్టం మీకు చేతనైంది చేస్కోండి అని దురుసుగా సమాధానం చెబుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే మే నెలలో ఎండలు మండిపోతున్నాయని గృహ అవసరాలకు తాగునీటికి మంచినీరు దొరక్క అల్లాడుతున్నామని రోజుకు రూ20పెట్టి మంచినీళ్లు కొనుక్కోవాల్సి వస్తుందని కరోనా కారణంగా ఎటువంటి పనులు లేక పస్తులతో కాలం గడుపుతున్నామని ఇక మంచినీరూ డబ్బులుపెట్టి కొనుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సక్రమంగా మంచినీటి సరఫరా చేయాలని కోరారు.




# అంబులెన్స్ సిబ్బంది కి చెప్పులు కుట్టుకునే వారికి కూరగాయల పంపిణీ

**(విన్యూస్, పొన్నూరు) :** పొన్నూరు కరోనా ప్రభావం వల్ల లాక్ డౌన్ తో ఇబ్బంది పడుతూ సతమతమవుతున్న అంబులెన్స్ సిబ్బంది కి మరియు చెప్పులు కుట్టుకునే వారికి కూరగాయలు మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు ప్రతిభా ఫౌండేషన్ అధ్యక్షులు జాన్ క్లిప్ , గ్లోబల్ ఫిజియోథెరపీ డాక్టర్ శామ్యూల్ , మరియు పీపుల్స్ ఎడ్యుకేషనన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు గూడవల్లి గంగాధర్ ,కమల్ ,ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య యువజన సంఘం ఆద్వర్యంలో నిత్యవసరాలు పంపిణి

**(విన్యూస్, మాచర్ల) :** పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆద్వర్యంలో రేషన్ కార్డులు లేని నిరుపేదలకు నిత్యవసరాలను శుక్రవారం పంపిణి చేశారు. లాక్డౌన్ నేపద్యంలో ఉపాధి లేక, రేషన్ కార్డు లేకపోవటం వలన ప్రభుత్వ సాయం అందక ఇబ్బంది పడుతున్న 150 కుటుంబాలకు పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం వారు బియ్యం, కందిపప్పు, కూరగాయలను పంపిణి చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కంభంపాటి అనిల్కుమార్, తుమ్మేపల్లి శ్రీధర్, తుమ్మేపల్లి అరవింద్, పుల్లారావు, అంజి,నాని, తేజి, మణి, ఆర్.పి ప్రియ, హరిత, నరసకుమారి, సిఓలు విజయలక్ష్మీ, నూర్జహన్, వాలెంటీర్లు నాగశివ తదితరులు పాల్గొన్నారు.



Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279